# విజయం


పేజీలు : 08

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

ఆదివారం /జూన్ 25 / 2023

https://vijayamdaily.com

# గిరిజనులకు శుభవార్త..!

- ఈ నెల 30 నుంచి గిరిజనులకు పోడు భూముల పట్టాల పంపిణీ
- ఆసిఫాబాద్‌లో గిరిజనులకు సీఎం కేసీఆర్ పోడు పట్టాలు పంపిణీ
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంత్రులు హరీష్ రావు, పువ్వాడ లు పోడు పట్టాలు పంపిణీ
- తీరనున్న గిరిజనుల దశాబ్దాల కల..
- పోడు సమస్యకు కేసీఆర్ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపింది
- రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 4,06,369 ఎకరాలకు గాను 1,51,146 పోడు రైతులకు పట్టాలు
- పట్టాల పంపిణీ అనంతరం పోడు రైతులకు కూడా రైతుబంధు సాయం
- అటవీ భూములను సాగు చేసుకుని బతుకుతున్న గిరి పుత్రులకే ఆ భూముల పై హక్కులు కల్పించిన సీఎం కేసీఆర్‌కి మంత్రి పువ్వాడ ప్రత్యేక కృతజ్ఞతలు

(ఖమ్మం-విజయం న్యూస్)

అటవీ భూములను సాగు చేసుకుని బతుకుతున్న గిరి పుత్రులకే ఆ భూములపై హక్కులు కల్పిస్తూ గౌరవ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు జూన్ 30 నుంచి పోడు పట్టాల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. అటవీ భూములపై ఆధారపడిన వారికి భూ యాజమాన్య హక్కులు కల్పించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని పేర్కొన్నారు. గతంలోనే దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం.. క్షేత్ర స్థాయిలో పరిశీలన పూర్తి చేసిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 4,06,369 ఎకరాలకు



గాను 1,51,146 పోడు రైతులకు పట్టాలు ఇవ్వనున్నారు. ఈ మేరకు అత్యధికంగా పోడు ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,51,195 ఎకరాలకు గాను 50,595 మంది గిరిజనులకు మంత్రి హరీష్ రావుతో కలిసి పువ్వాడ అజయ్ కుమార్ పట్టాలు అందించనున్నారు.

వివరాలు 05లో..




# విలీనామా..? విహారమా..?

## ఎమ్మెల్యేకా..? ఎంపీకా..?

## షర్మిళ దారేటు..? నేతల రూటేటు..?

- అధిష్టానంతో అధినేత్రి చర్చలు
- దేశరాజదానిలోనే మకాం.. మంకుపట్టు వీడని షర్మిళ
- ఆ సీటుకైతే తిరుగులేదంటున్న జిల్లా ప్రజలు

వివరాలు 06లో..

ఆమె ఒక ఫైర్ బ్రాండ్.. ఎవడైతే నాకేంటి..? జరిగింది అడిగేసి..కడిగిందే కడిగేసి ప్రశ్నించే లేడి సింగం ఆమె.. అన్న కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం ఆరు నెలల పాటు విరామం లేకుండా పాదయాత్ర చేసిన ఆమె.. అన్నకు అధికారం వచ్చిన తరువాత.. అన్న స్థాయిలో రాజకీయాలు చేయాలనే సంకల్పబలంతో తెలంగాణకు వచ్చింది ఆమె. ఇక్కడే పుట్టా..? ఇక్కడే పెరిగా..? నేను తెలంగాణ బిడ్డను.. రాజన్న బిడ్డను అంటూ జనం గుండెల్లోకి చేరువైన ఆమె అతి చిన్నవయస్సులోనే పార్టీని స్థాపించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాలినడకన చుట్టేసింది. ఏ సెంటర్ కు వెళ్లి.. ఏ జిల్లాకు వెళ్లిన అధికార పార్టీ నేతలను, అధికార అమాత్యులను కడిగేసింది.. అడుగడుగున నిరసనలతో హాట్ టాఫిక్ పొలిటికల్ లీడర్‌గా ఎదిగింది.. ప్రజాప్రతినిధులపై విరుచకపడింది..



- ప్రజల సమస్యలు కేసీఆర్‌కు అవసరం లేదు
- స్వలాభం కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారు
- పేదల కోసం, ప్రజా సమస్యల కోసం కొట్లాడుతున్నం
- ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు
- ప్రజల బతుకులు బాగుచేయలేని అసమర్థ ప్రభుత్వాలను దింపేద్దాం
- ఆత్మ గౌరవ రాజ్యం రావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించండి
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క..

## పేదల రాజ్యం రావలంటే

# కాంగ్రెస్ గెలవాలి

వివరాలు 02లో..

పిపుల్స్ మార్చ్ పాదయాత్రలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

## కాంగ్రెస్ గూటికి

# మడత

- జులై మొదటి వారంలో పార్టీలో చేరిక..?
- నేడు సీతారామ థియేటర్ వెనుక క్యాంప్ కార్యాలయం ప్రారంభం
- త్వరలో శ్రీనివాస్ రెడ్డితో భేటి..?



వివరాలు 02లో..

(ఇల్లెందు-విజయం న్యూస్)

బీసీ వర్గంలో బలమైన నాయకుడు, కోరం కనకయ్యకు అత్యంత సన్నిహితుడు మడత వెంకట్ గౌడ్ కాంగ్రెస్ గూటిలో చేరేందుకు రంగం సిద్దం చేసుకుంటున్నారు. గత కొద్ది సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటున్న మడత వెంకట్ గౌడ్ తన సతిమణితో పాటు అనుచరగణంతో త్వరలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# పేదల రాజ్యం రావాలంటే కాంగ్రెస్ గెలవాలి

(నకిరేకల్/ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

పేదల రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలని, ఇందిరమ్మ రాజ్యంతోనే ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని, అందుకే ప్రజలందరు ఇందిరమ్మ రాజ్యంకోసం కాంగ్రెస్ ను గెలిపించాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కోరారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నకిరేకల్ నియోజకవర్గంలోని కొప్పోలు గ్రామం నుంచి 101వ రోజున పాదయాత్ర ప్రారంభమైంది. నకిరేకల్ నియోజకవర్గంలో కొనసాగుతున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ లో జన సునామి కనిపించింది. పాదయాత్రలో స్వచ్ఛందంగా పాల్గొంటున్న ఆడబిడ్డలు, మహిళలు, వృద్ధులు, గ్రామస్తులు, ప్రజలు కాంగ్రెస్ జెండాలతో పాదయాత్రలో పాల్గొంటున్నారు. ప్రజలందరు పెద్ద సంఖ్యలో పాదయాత్ర వద్ద వస్తూ అడుగడుగున నిరాజనాలు పలుకుతున్నారు. మహిళలు హారతులిస్తూ, తిలకం దిద్ది ఆశీర్వదిస్తున్నారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రలో ఆయా గ్రామాల్లో పర్యటించినప్పుడు గ్రామస్తులను పేరుపేరునా పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటున్నారు. దీంతో భట్టి విక్రమార్క పెద్దలు, చిన్నారులు దగ్గరకు వచ్చి ఆప్యాయంగా మాట్లాడుతున్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో జరిగిన సభలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో గ్రామాల్లో పెరుగుతున్న కాంగ్రెస్ బలం పాదయాత్ర



ఆదిలాబాద్ అదిలాబాద్ అడవుల నుంచి మొదలైంది. వందల కిలోమీటర్లు నడుచ్చుంటూ వచ్చాను. ప్రజల సమస్యలన్నీ విన్నాను. గోండు గూడెంలోని ఆదివాసీలు, బలమీన వర్గాలు, రైతులు, యూనవర్సిటీ విద్యార్థులు, కూలినీలి చేసుకునే నిరుపేద ప్రజలు, దళితులు, వృత్తి చేసుకునే గొల్ల కుర్మలు, గీత కార్మికులతో మాట్లాడాను. వెళ్లిన ప్రతి చోటా చెప్పింది ఒక్కటే.. ఈ రాష్ట్రం కోసం కోట్లాడాం.. సకల జనుల సమ్మె పాల్గొన్నాం. మాబిడ్డలకు ఉద్యోగాలు వస్తాయని , ఇండ్లు, ఇండ్ల స్థలాలు, విద్య, వైద్యం విషయంలో ప్రభుత్వం సహకరిస్తుందని ఆశపడ్డాం. భయంలేని, స్వేచ్ఛతో, ఆత్మ గౌరవంతో కూడిన తెలంగాణ సమాజం ఏర్పడుతుందని ఆశించాం.. కానీ అదేమీ జరగేలేదు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో 70-80 ఏళ్ల కిందటనున్న బాంచన్ దొరా అనే ఫ్యూడల్ వ్యవస్థను తీసుకువచ్చారని, ప్రజలకు సంభంధించిన సంపద మొత్తం ఆయనే దోపిడీ చేస్తున్నాడు. బీఆర్ఎస్ లోని ప్రభుత్వ పెద్దలంతా సంపదను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. అందుకే మన రాష్ట్రం మనకు వచ్చినా.. ధనిక రాష్ట్రం గా ఉన్నా.. ప్రజల నిరుపేదలగానే మిగిలిపోయారన్నారు. తెలంగాణ సమాజం మొత్తం పీపుల్స్ మార్చ్ పాదయాత్రను ఆశీర్వదిస్తోందని, తప్పనిసరిగా ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలని.. ప్రజలంతా మాతో చెబుతున్నారని అన్నారు. పేద ప్రజలందరికీ మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకోవాలని చెబుతున్నారని, కచ్చితంగా వారందరికి ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కొప్పోలు గ్రామంలో మేం పాదయాత్ర చేస్తున్న సమయంలో మహిళలు గుంపులుగుంపులుగా మా వద్దకు వచ్చారని, మేం పేదోళ్లం.. వెనుకబడ్డోళ్లం. మీరే మాకు కొండంత అండం.. ధైర్యం. అందుకే ఈ రోజు బయటకు వచ్చి మీతో నడుస్తున్నామని నాతో చెబుతుంటే నాకు మరింత ధైర్యం వచ్చిందన్నారు.

నాకు ఆరోగ్యం బాలేకపోయిన సమాయనుకూలంగా పాదయాత్రను పూర్తి చేయాలని నడుస్తుంటే మహిళలు, ప్రజలు నన్ను ఆశీర్వదించేందుకు వస్తున్న తీరు, వారు ఆశీర్వదిస్తున్న తీరు నన్ను శక్తివంతుడ్ని చేస్తున్నాయని అన్నారు. మీరు అధికారంలోకి రావాలి.. మాకు అన్నీ చేయాలి. మా బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వాలి.మాకు ఇండ్లు ఇవ్వాలి.. ఇండ్ల స్థలాలు ఇవ్వాలి. మేము బతికేందకు కావాల్సిన ఆర్థిక వనరులు పంచాలని మహిళలు చెబుతుంటే ధైర్యం వస్తుందన్నారు. కచ్చితంగా ఆ మహిళలు అడిగినవన్ని చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా సిద్దంగా ఉంటుందన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే. ఇందిరమ్మ రాజ్యమే వస్తుంది. రాష్ట్ర సంపద పాలకుల కోసం కాదు.. దొరల కోసం కాదు. ప్రజల కోసం మాత్రమే.. ఆ ప్రజలకే పంచుతామని స్పష్టం చేశారు. ఇండ్లు లేని ప్రతి పేద కుటుంబానికి రెండు గదుల ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షలిస్తామని, వంటింటి గ్యాప్ ధరను రూ.500కే ఇస్తామని, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఇస్తామని, రేషన్ షాపులో 9 రకాల నిత్యావసర సరుకులు పెట్టి అందిస్తామని తెలిపారు. రైతులకు రూ. 2 లక్షల రుణాలను ఏక కాలంలో మాఫీ చేస్తామని, ప్రతి ఇంట్లో ఉన్న ముసలవ్వకు, తాతకు ఇద్దరికీ పింఛన్ ఇస్తామని, రైతుతో పాటు రైతు కుటుంబాలకు బీమా చేస్తామని తెలిపారు. కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత నిర్భంధ ఆంగ్ల విద్యను అందిస్తామని, అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి చూపిస్తామన్నారు. నిరుద్యోగులకు ప్రతి నెలా రూ. 4వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని, ధరణిని బంగాళఖాతంలో కలుపుతామని, రైతులను రక్షించుకుంటామని, అర్హులైన రైతులకు పట్టాలిస్తామని భరోసానిచ్చారు. మళ్లీ వడ్డీలేని రుణాలు, పావలా వడ్డీకి రుణాలు ఇస్తామని, ఆమ్ ఆద్మీ బీమా యోజనతో వంద రోజుల కూలీలకు ఇన్సూరెన్స్ చేయిస్తామని తెలిపారు. ప్రీమియం ప్రభుత్వమే కడుతుందని హామినిచ్చారు. పీపుల్స్ మార్చ్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ భయపడుతున్నాడు. కేసీఆర్ లాంటి వాళ్లను కాంగ్రెస్ పార్టీ చాలామందిని చూసింది. కాంగ్రెస్ పార్టీ నిన్ను బంగాళాఖాతంలో ఏసే రోజు ఎంతో దూరంలో లేదని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. రైతుబంధుతోపాటు..నిరుపేద కూలీలకు ఏడాదికి రూ.12వేలు ఇచ్చేలా కూలీబంధు తీసుకోస్తామని హామినిచ్చారు. రైతులకు భూమి మీద హక్కు కల్పించిందే కాంగ్రెస్ పార్టీ అని, టెన్నెన్సీ చట్టంతో తెలంగాణ రైతులకు హక్కు కల్పించింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్, ఎంపీపీ శేఖర్, ఎంపీపీ శ్రీనివాస్, సింగిల్ విండో ఛైర్మన్ వెంకట్ రెడ్డి, వేదా శ్రీధర్, నరేందర్, నకిరేకల్ కౌన్సిలర్ సుకన్య స్థాని నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి మడత..!

మొదటి పేజీ తరువాయి..

**అంతకుముందు 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కోరం కనకయ్యను కాంగ్రెస్ నుండి గెలిపించి సత్తా చాటాడు. అనివార్య కారణాలవల్ల ఇండిపెండింట్‌గా మునిసిపాలిటీలో పోటీ చేయవలసి వచ్చింది. తన వర్గానికి పెద్ద ఎత్తున ప్రజలు మద్దతు పలికినప్పటికీ స్వల్ప తేడాతో చాలా వార్డులు కోల్పోయాడు. గత మూడున్నర సంవత్సరాల నుండి రాజకీయాలకు దూరంగా ఉన్నాడు. టీఆర్ ఎస్ వేటు వేయటంతో రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉండవలసి వచ్చింది. మూడున్నర సంవత్సరాలు దూరంగా ఉన్నప్పటికీ అనుచరులను కార్యకర్తలను కాపాడుకుంటూ వచ్చాడు. ఇప్పుడు రీ ఎంట్రీ ఇచ్చాడు. శ్రీనివాస్ రెడ్డి వైపే మొగ్గు చూపుతున్నాడని అనుచరుల ద్వారా తెలుస్తుంది. ఈ నేపథ్యంపై విజయం ప్రతినిధి ప్రత్యేక కథనం**

మడత వెంకట్ గౌడ్ కోరం కనకయ్య కు అత్యంత సన్నిహితుడు. యువత అంటే ఆయనకి ఇష్టం .యువత కోరిక మేరకు ఏది చేయాలన్న ఎంకరేజ్ చేస్తాడు. ఆటలు, పాటలతో పాటు దసరా ఉత్సవాలు,వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాడు. మైసూర్ దసరా ఉత్సవాలను తలపించే విధంగా ఇల్లందు పట్టణంలో నిర్వహిస్తాడు. అనేక కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో యువతను ఆకట్టుకుంటాడు. వారి సూచనలు మేరకే సాంస్కృతి క కళారూపాలు నిర్వహిస్తాడు .దసరా ఉత్సవాలు వచ్చాయంటే మడతను గుర్తుచేసుకుంటారు.యువతకు అంత ప్రాధాన్యత ఇస్తాడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా.బిసి వర్గంలో తనదైన ముద్ర సంపాదించుకున్నాడు. ఇక వినాయక చవితి ఉత్సవాలకు వస్తే జెకె కాలనీలో భారీ సెట్టింగ్ లతో ఉత్సవాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎక్కడా లేనివిధంగా నిర్వహించిన ఘనత ఆయనకే దక్కింది. కొన్ని అనివార్య కారణాలవల్ల అభివృద్ధి కోసం టీఆర్ఎస్ పార్టీలో చేరారు. రాజకీయ రూప్ రేఖలు మారాయి. ప్రస్తుతం మూడున్నర సంవత్సరాలుగా ఏ పార్టీలో లేకుండా న్యూట్రల్ గా ఉన్నాడు. గత పది సంవత్సరాల క్రితం వైస్ చైర్మన్ గా చేసిన అనుభవం ఆయన గొప్పతనం. ఆ తరువాత ఆయన సతీమణి మడత రమా వెంకట్ గౌడ్ ఐదు సంవత్సరాలు చైర్ పర్సన్ గా ఇల్లందు మున్సిపాలిటీకి సుపరిపాలన అందించారు .గత కొన్ని రోజుల నుంచి ఇల్లందు పట్టణం, మండలం ప్రజలు ఆయన రాజకీయ రీఎంట్రీ ఇవ్వడంతో ఎటువైపు మొగ్గు చూపుతరని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీని బట్టి చూస్తే మెజార్టీ ప్రజల అభిప్రాయం మేరకు కాంగ్రెస్ గూటికి చేరే అవకాశం ఉన్నట్లు స్పష్టమైతుంది. కోరం కనకయ్య మడతది ఇప్పటి అనుబంధం కాదు. నాలుగు దశాబ్దాలుగా వారిద్దరి మధ్య అన్నదమ్ముల అనుబంధం ఉంది. శ్రీనివాసరెడ్డి తీసుకునే నిర్ణయాన్నిబట్టి మడత నిర్ణయాన్ని తీసుకునే అవకాశాలు ఉంది శ్రీనివాస్ రెడ్డి ఎటువైపు ఉంటే అటు వైపు మొగ్గు చూపిస్తారని సన్నిహితుల ద్వారా తెలుస్తుంది.

## కాంగ్రెస్ పార్టీకి జై కొడతాడా..?

నేడు స్వతంత్ర క్యాంపు కార్యాలయం ప్రారంభించనున్నాడు. ప్రస్తుతం ఏ పార్టీలో లేడు. మున్సిపల్ ఎన్నికల తర్వాత టిఆర్ఎస్ బహిష్కరించింది. అప్పటి నుంచి రాజకీయాలకు దూరంగా ఉన్నాడు. మడత దంపతులిద్దరూ గత మూడున్నర సంవత్సరాల నుండి ఎటువంటి రాజకీయాలు చేయలేదు. ప్రస్తుతం ఇద్దరు రాజకీయ ప్రవేశం చేశారు. శ్రీనివాసరెడ్డి ఏ పార్టీ మారితే ఆ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తుంది ..జులై మొదటి వారంలో శీనన్న తీసుకునే నిర్ణయాన్ని బట్టి తన అభిప్రాయాన్ని ప్రకటించే అవకాశం ఉంది .అదేవిధంగా పొంగిలేటితో ప్రయాణించేటందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. నేడు సీతారామ థియేటర్ వెనుక కొత్త క్యాంపు కార్యాలయం ప్రారంభిస్తున్నారు. ఓ సాధారణ వ్యక్తితో కార్యాలయాన్ని ప్రారంభించేందుకు సన్న హాలు చేస్తున్నాడు . గుడి ,మసీద్, చర్చ్ మత పెద్దలతో కార్యాలయాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు చేశాడు. స్రివాస్ రెడ్డి ఏ పార్టీ వైపు మొగ్గు చూపితే అటువైపే తన అడుగులని వేసేందుకు సిద్ధమవుతున్నాడు. దీన్నిబట్టి చూస్తే కాంగ్రెస్ గూటికి వెళ్ళటం ఖాయమని స్పష్టం అవుతుంది.

## భారీ కృతజ్ఞత ర్యాలీ

2014లో తెలంగాణలో ఎక్కడా లేనివిధంగా సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిన సందర్భంగా కృతజ్ఞత ర్యాలీ చేసిన ఘనత మడత వెంకట్ గౌడ్ దక్కింది. నాటి రామిరెడ్డి వెంకటరెడ్డి ,సుధాకర్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఎంతోమంది కాంగ్రెస్ సీనియర్లంతా ఇల్లందులో నిర్వహించిన ర్యాలీకి ఆశ్చర్యపడ్డారు. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా కృతజ్ఞత సభలు సమావేశాలు నిర్వహించారు. త్వరలో ఏ పార్టీ మారితే ఆ పార్టీ అధిష్టానంతో కార్యాలయాన్ని ప్రారంభించే అవకాశం ఉంది .కాంగ్రెస్ గూటికి మడత వెంకట్ గౌడ్ చేరిక దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఏ పార్టీ తో సంబంధం లేకుండా స్వతంత్రంగా కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నాడు. రాబోయే రెండు వారాల్లో కాంగ్రెస్లో చేరే అవకాశం ఉంది. ఈలోపు పొంగిలేటితో భేటీ కానున్నాడు గత పది సంవత్సరాల నుండి జగదంబ సెంటర్లోని గాంధీభవన్ పేరుతో నియోజవర్గ కార్యాలయాన్ని ప్రారంభించాడు .ఆయనే కార్యకలాపాలు నిర్వహిస్తూ వచ్చాడు. సొంత ఖర్చులతో ఆఫీసును మైంటైన్ చేస్తూ వచ్చాడు. ఇల్లందు వచ్చి నాలుగు దశాబ్దాలు అయినా ఇంతవరకు సొంత ఇల్లు లేదు. మడతను కలిసే జనసంచారం ఎక్కువ అవడంతో మరోమారు స్వతంత్రంగా కార్యాలయాన్ని నేడు ప్రారంభించనున్నాడు .శ్రీనివాసరెడ్డి వెంట నడుస్తాడు అని తెలుస్తుంది .గతంలో ఆ కార్యాలయానికి గాంధీభవంగా పిలిచేవారు ఆ తర్వాత తెలంగాణ భవన్ గా పిలిచారు. శ్రీనివాస్ రెడ్డి వెంటనే మెజార్టీ ప్రజల అభిమానం అభిప్రాయం మేరకు కాంగ్రెస్ల చేరేందుకు సిద్ధంగా ఉన్నాడని తెలుస్తుంది.

## భారీ అనుచర గణం

మడత రాజకీయాలకు మూడున్నర ఏళ్ళు దూరంగా ఉన్న ప్రజాతరణ చెక్కుచెదరలేదు. అయినా ఇల్లందుకు వస్తే మాట్లాడటానికి పోటా పోటీ పడతారు. 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇల్లందు పట్టణం. మండలంలో 12,500 మెజార్టీ తీసుకొచ్చాడు. ఈ దఫా మిగతా మండలాలపై గురిపెట్టే అవకాశం లేకపోలేదు. గార్ల, బయ్యారం, టేకులపల్లి, కామేపల్లి మండలాలలో ఉన్న కీలకమైన కార్యకర్తలు, నాయకులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడు అందుకే నియోజకవర్గ క్యాంప్ కార్యాలయాన్ని నేడు ప్రారంభించనున్నాడు. భారీ ఎత్తున నేడు సభ జరగనుంది కీలకమైన ఈ సభలో రాజకీయ భవిష్యత్తుపై ఏం ప్రకటిస్తారని నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## భట్టి పాదయాత్రలో పాల్గొన్న

# కూసుమంచి కాంగ్రెస్ నేతలు

### 100రోజులు పూర్తి సందర్భంగా భట్టికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు





**(కూసుమంచి-విజయం న్యూస్)**

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పిపుల్స్ మార్చ్ పాదయాత్ర కొనసాగుతుండగా కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పాద యాత్రలో పాల్గొన్నారు. నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజక వర్గంలోని కేతేపల్లి మండలంలో 100వ రోజు పాదయాత్ర కొనసాగుతుంది. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క గత రెండు రోజుల క్రితం అస్వస్తతకు గురై తిరిగి పాద యాత్రను ప్రారంభించగా, జోరు వర్షంలో కూడా భట్టి విక్రమార్క పాదయాత్రను ప్రారంభించారు. ఒక వైపు జ్వరం తగ్గలేదు, మరో వైపు జోరు వర్షం వస్తుందని, పాదయాత్ర రెండు రోజులకు వాయిదా వేయా లని నాయకులు, కార్యకర్తలు కోరిన ప్పటికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రను కొనసాగించారు. ఈ పాదయాత్రకు కూసుమంచి మండలం నుంచి సీనియర్ నాయకులు పెంద్ర అంజయ్య, బొంగానాయక్, యువజన కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బెల్లి శ్రీశైలం, ఎన్ఎస్ యూఐ జిల్లా కార్యదర్శి బానోతు హరినాథ్, గిరిజన సంఘం నాయకులు బానోతు రమేష్ నాయక్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాదావత్ నరేష్, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ బెజవాడ రేవంత్ రెడ్డి తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు. సీఎల్పీ నేత భట్టి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ త్వరలో ఖమ్మం జిల్లాలో జరిగే పాదయాత్రను, బహిరంగ సభను సక్సెస్ చేసేందుకు ప్రతి ఒక్కరు కంకణబద్దులై పనిచేయాలని పిలుపునిచ్చారు.

# సంఘం అంటే రాజకీయ పదవి కాదు..

# సామాజిక బాధ్యత..

### టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్

**(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)**

సంఘం అంటే రాజకీయ పదవి కాదని,అదొక సామాజిక బాధ్యతని టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్.అఫ్జల్ హసన్ అన్నారు. హైదరాబాద్‌లోని టీఎన్జీవోస్ కేంద్ర సంఘ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్ అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ అఫ్జల్ హసన్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఒక డీఏ మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి, రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు మామిళ్ళ రాజేందర్, మారం జగదీష్ లకు టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్నరెండు డీఏలు, పీఆర్సీ, ఐఆర్, ఇప్పించాలని తెలిపారు. ఉద్యోగుల హెల్త్ కార్డుల జారీ విషయంలో కూడా చొరవ చూపాలని పేర్కొన్నారు. జిల్లాలలో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను తక్షణమే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే విఆర్ఏ లకు తక్షణమే పోస్టింగ్‌లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరినారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2014 కు ముందు ఏసిబి దాడుల్లో పట్టుబడ్డ ఉద్యోగులకు శాఖ పరంగా విచారణ జరిపి వారికి తక్షణమే న్యాయం చేయాలని సూచించారు. పంచాయతీ సెక్రెటరీలను రెగ్యూలర్ చేయాలనీ కోరారు. ఎమ్‌జీఎన్ఆర్ ఈజీఎస్ ఉద్యోగులకు పే స్కేల్ ఇప్పించాలని కోరారు. ఎన్నికలకు ముందు సీపిఎస్ ఉద్యోగులకు ఓపిఎస్ అమలు చేసేలా ప్రభుత్వాన్ని ఒప్పించాలని, వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ట్రాన్స్ఫర్ లు ప్రమోషన్ లు ,తక్షణమే చేపట్టాలని 317 జీ ఓ లో దూర ప్రాంతాలకు బదిలీ ఐన ఉద్యోగులను తిరిగి సొంత జిల్లా లలో పోస్టింగ్ పొందే విధంగా వెసులుబాటు కల్పించాలని కోరారు. ఐడిఓసి లో టీఎన్జీఓ లకు కార్యాలయం ఏర్పాటు చేసేవిధంగా చీఫ్ సెక్రెటరీ ద్వారా జిల్లా కలెక్టర్ లకు ఆదే శాలు ఇప్పించాలని అన్నారు. అనంతరం జిల్లాలో చేపట్టిన టి ఎన్ జీ ఓ సభ్యత్వ నమోదు 100% పూర్తి చేసి రసీదు బుక్ లను,సంబంధిత నగదును కేంద్ర అధ్యక్ష,కార్యదర్శులకు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆర్.వీ.ఎస్ సాగర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను ,రాష్ట్ర కార్యదర్శి జీ.ఎస్. ప్రసాద్‌లు పాల్గొన్నారు.



## హోం మంత్రి మహమ్మద్ అలీకి సండ్ర ఆహ్వానం

### - సానుకూలంగా స్పందించిన హోంమంత్రి

**(సత్తుపల్లి-విజయం న్యూస్)**



ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య సారథ్యంలో సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి పథంలో నడుపుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు మండల కేంద్రాల్లో ముస్లిం మైనార్టీల శుభకార్యాలకు సౌకర్యార్థం మంజూరైన నూతన షాదీ ఖానాల భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా హైదరాబాద్ నందు హోం శాఖ మంత్రి మహమ్మద్ అలీని వారి కార్యాలయంలో కలిసి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆహ్వానించారు. సత్తుపల్లి నియోజకవర్గంలో సత్తుపల్లి పట్టణంలో రూ.2 కోట్ల రూపాయలతో, వేంసూరు మండల కేంద్రంలో రూ.75 లక్షల రూపాయలతో, పెనుబల్లి మండల కేంద్రంలోరూ.75 లక్షల రూపాయలతో, కల్లూరు మండల కేంద్రంలో రూ.75 లక్షల రూపాయలతో నూతన షాదీ ఖానాల భవన నిర్మాణలు కొద్ది రోజుల క్రితం మంజూరు అవ్వగా షాదిఖనాల నిర్మాణాల శంకుస్థాపనలకు హోంమంత్రి మహమ్మద్ అలీ ని ఆహ్వానించినట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తెలిపారు.దీంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు.




## గ్రూప్-4 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలి

### అధికారులకు సూచించిన అదనపు కలెక్టర్ మదుసూదన్

**ఖమ్మం, జూన్ 24(విజయం న్యూస్):**

జూల్కై 1న నిర్వహించే గ్రూప్-4 పరీక్షల నిర్వహణపై పూర్తి అవగాహనతో సమర్ధవంతంగా నిర్వహించేందుకు సంసిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్ తెలిపారు. శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో పరీక్షల కేంద్రాల సూపరిండెంట్‌లు, ల్కైజన్ అధికారులతో గ్రూప్-4 పరీక్షల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా పరీక్షల నిర్వహణకు 163 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, 49,781 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు. జుల్కై,1 న జరిగే పరీక్షలు ఉదయం 10.00 గంటల నుండి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. టి.ఎస్.పి.ఎస్.సి నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు ఖచ్చితంగా పాటించాలన్నారు. పరీక్షలకు హాజరు అయ్యే అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు అనుమతించే ముందు వారి వద్ద సెల్‌ఫోన్‌లు కాని ఎలాంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్‌జెట్స్ లేకుండా క్షుణ్ణంగా తణిఖీ చేసి పంపించాలన్నారు. అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లకు కూడా సెల్‌ఫోన్ అనుమతించవద్దని అన్నారు. చీఫ్ సూపరింటెండెంట్స్, ల్కైజన్ ఆఫీసర్లు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. మరో రెండు రోజుల్లో ల్కైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండ్లతో సమీక్షించడం జరుగుతుందన్నారు. ముందుగా కేటాయించిన పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షా కేంద్రంలో వసతులు, సి.సి కెమెరాలు పనితీరును పర్యవేక్షించాలన్నారు. అభ్యర్థులకు ప్రశ్నాపత్రాలు, ఓ.ఎం.ఆర్ షీట్‌లను ఇచ్చే సమయంలో అభ్యర్థులకు బబ్లింగ్ విధానంపై అవగాహన కల్పించాలన్నారు. బబ్లింగ్‌లో ఏ మాత్రం పొరపాటు జరిగినా పరిగణలోకి తీసుకోవడం జరగదన్న విషయాన్ని తెలియజేయా లన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. శిరీష, పరీక్షా విభాగం సూపరింటెండెంట్ మదన్‌గోపాల్, సత్యనారాయణ, తహశీల్దార్లు ఎగ్జామినేషన్ చీఫ్ సూపరింటెండెంట్లు, ల్కైజన్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం మున్నేరు బ్రిడ్జిపై మంత్రి పువ్వాడ సమీక్ష..

### పనులు ప్రారంభించాలని రవాణాశాఖ అధికారులను కోరిన మంత్రి



**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఖమ్మం నగరం మున్నేరుపై నిర్మించనున్న కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనుల గూర్చి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సెకరటేరియట్ లోని ఆయన పేశి నందు రవాణా శాఖ స్పెషల్ సెక్రటరీ విజెంద్ర బోయి, ఈఎన్ సీ రవీందర్ రావులతో సమీక్షించారు. మున్నేరుపై నిర్మించనున్న ఈ బ్రిడ్జి దుర్గంచెరువుపై నిర్మించిన కేబుల్ బ్రిడ్జి తరహాలోనే ఉండనున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్‌ను మంత్రి పువ్వాడ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.180 కోట్లు మంజూరు చేసిన విషయం విదితమే. అందుకు సంబంధించిన అంశాలపై చర్చించారు. పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం నుంచి కావాల్సిన ఏర్పాట్లు చేస్తానని హామినిచ్చారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన భూక్యా మంగమ్మ

### నాయక్ సేవ సంఘం ఫౌండేషన్‌లో మరిన్ని సేవలు

**తల్లాడ జూన్ 24 (విజయం న్యూస్)**

స్థానిక మండల కేంద్రంలోని ఇటీవల మరణించిన పలు కుటుంబాలను పరామర్శించిన నాయక్ సేవా సంఘ్ ఫౌండేషన్ చైర్మన్ భూక్యా మంగమ్మ, ఇటీవల మరణించిన నూనవత్ దుదియా, గుగులోత్ గమిలి, గుగులోత్ రాములు, బాదవత్ వెంక ల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అన్నివేళలా మేమున్నామంటూ మనో ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీపీ నాయక్, బాదావత్ సూర్య నాయక్, సుమన్, ధనుష్, దుర్గ ప్రసాద్, బాదవత్ తరుణ్, నూనవత్ గోపి, భూక్యా గోపి, బానోత్ గోపి, ధరావత్ భీమ్లా తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలల్లో నో బ్యాగ్ డే

**ఏన్కూరు జూన్ 24(విజయం న్యూస్)**

మండలంలోని పాఠశాలల్లో శనివారం నో బ్యాగ్ డే కార్యక్రమం అమలైంది. ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రతి నెలలో నాలుగో శనివారం పాఠశాలల్లో నో బ్యాగ్,డే కార్యక్రమం అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. దీంతో పలు పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని అమలుపరిచారు. విద్యార్థులకు ఆటపాటలతో పాటు, చారిత్రక ప్రదేశాలు,గ్రామపంచాయతీ,పోస్ట్ ఆఫీస్, తదితర వాటి గురించి అవగాహన కలిగించారు



## జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ

### ఖమ్మం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి.సయ్యద్ జావిద్ పాషా

**ఏన్కూరు జూన్ 24 (విజయం న్యూస్)**

మండల కేంద్రమైన ఏన్కూరు లోని గవర్నమెంట్ జూనియర్ కళాశాలను ఖమ్మం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సయ్యద్ జావిద్ పాషా ఆకస్మిక తనిఖీ చేపట్టారు.కళాశాలలో విద్యార్థు లకు ఏర్పాటు చేసిన వసతులు, తరగతి గదులను, కళాశాల ప్రాంగణం,గర్ల్స్ మరియు బాయ్స్ మరుగు దొడ్లను ఆయన పరిశీలించారు. కళాశాలలో మౌలిక వసతు లను చూసి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.త్వరలో కళాశాలకు సంబంధించిన అన్ని విషయాలపై త్వరలో మరొకసారి సందర్శించి అన్ని విషయాలు పరిష్క రించేం దుకు మార్గం చూపుతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ జి. సుందరం, కెమిస్ట్రీ అధ్యాపకులు జి. కృష్ణ ప్రసాద్, బాబులాల్, అధ్యాపకేతుల సిబ్బంది పాల్గొన్నారు.

# పొంగులేటి శ్రీనన్న బహిరంగ సభను జయప్రదం చేయండి

### సమావేశంలో పిలుపునిచ్చిన కోరం కనకయ్య, మేకల మల్లి బాబు యాదవ్

తల్లాడ జూన్ 24 (విజయం న్యూస్)

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి దాదాపు కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయం అనిపిస్తుంది. వచ్చే నెల రెండవ తారీఖున భారీ బహిరంగ సభ నిర్వహించి కాంగ్రెస్ పార్టీలో చేరిక నేపథ్యంలో శనివారం డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో కామేపల్లి మండలం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో పొంగులేటి శ్రీనన్న అభిమానుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భద్రాద్రి జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా కోరం కనకయ్య మేకల మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ నియంతృత్వ పోకడలకు విసిగిపోయిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు భారీ ఎత్తున బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిఇతర పార్టీలకు వలస వెళ్లిపోతున్నారని, అందులో భాగంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని నమ్మకద్రోహం చేయడం వలన, అభివృద్ధి మాటల్లో తప్ప చేతలల్లో లేకపోవడం వలన శ్రీనన్నకు మద్దతుగా మనమంతా భారీ జన సమీకరణ చేసి బహిరంగ సభలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బానోత్ నరసింహ నాయక్, ముత్త బోయిన రామ్మూర్తి ఇట్టా శ్రీనివాసరావు పాప్యానాయక్, వెన్ను కృష్ణయ్య, ఇమ్మడి రామనాథం, తడికమళ్ళ ప్రసాదు, సత్తి వీరబాబు, ఉపేందర్ వీరన్న, లకావత్ రాములు పరిమిశెట్టి సాంబయ్య, గుగులోత్ కిషన్, మేకపోతుల మహేష్, మేకల లక్ష్మీనారాయణ తొండల ముత్తయ్య, శీలం పుల్లయ్య ఎస్.కె మదర్ సాహెబ్, బండి నరసింహారావు, దేరంగుల తిరపయ్య, లకావత్ బాలాజీ, ఓరుగంటి యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలలకు ట్యాబ్‌ల అందజేత

**ఏన్కూరు జూన్ 24 (విజయం న్యూస్)**

మండలంలోని 38 ప్రభుత్వ పాఠశాలలకు ట్యాబ్‌లను మండల విద్యాశాఖ అధికారి జయరాజు శనివారం రైతు వేదికలో ప్రధానోపాధ్యాయులకు అందజేశారు.. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ట్యాబులను ఉపయోగించి పాఠశాలలో చేరిన విద్యార్థుల వివరాలను అనగా అడ్మిషన్ అయిన వివరాలను ఆన్లైన్లో నమోదు చేయవలసి ఉంటుంది. అదేవిధంగా విద్యార్థులకు నిర్వహించే పరీక్షలకు సంబంధించిన సమ్మేటివ్ మార్కులను కూడా ఆన్లైన్లో నమోదు చేయవలసి ఉంటుంది. వాటితో పాటుగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను కూడా బోధించడం, రోజువారి విద్యార్థుల హాజరును జిల్లా కార్యాలయానికి పంపించడంతో పాటుగా ఇంకా ఇతర ఆన్లైన్ సమాచారలను అన్నిటిని జిల్లా కార్యాలయానికి పంపించడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఈ ట్యాబులు ఉపయోగపడతాయి అని తెలియజేశారు. పాఠశాలలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఈ ట్యాబ్లో భద్రపరచవచ్చు అని తెలియచేశారు. ఈ ట్యాబ్లు ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం వారు వీటిని అన్ని పాఠశాలలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైల, సిఆర్‌పి లచ్చిరాం కృష్ణ ప్రసాద్, శివాజీ, సుమన్ ,ఐయిఆర్పి సాంబయ్య, శైలజ, సిసిఓ లత, ఎంఐఎస్ హరిత, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పాఠశాలను పరిశీలించిన తహశీల్దార్

**ఏన్కూరు జూన్ 24 (విజయం న్యూస్)**

ఏన్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం తహసిల్దార్ ముజాహిద్ పరిశీలించారు. శుక్రవారం అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ పాఠశాలను పరిశీలించి పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హెచ్ఎంను ఆదేశించారు. దీనిలో భాగంగా తహసిల్దార్ శనివారం పరిశీలించగా పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్త చెదారం లేకుండా గ్రామపంచాయతీ సిబ్బందితో హెచ్ఎం తొలగింప చేయించారు.. తాగునీటి ప్రదేశాలు, మధ్యాహ్న భోజన వంటశాల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఏ శైల ఉపాధ్యాయులు పాల్గొన్నారు





## సాయినాధునికి "పెరుగు"తో అభిషేకం

**(ఖమ్మం-విజయం న్యూస్):**

గాంధీచౌక్ వరప్రదాత షిర్డీసాయి మందిర 13వ వార్షికోత్సవం సందర్భంగా గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా శనివారం ఆలయంలో గణపతి పూజ , మంటప ఆరాధన, శ్రీ సాయినాధునికి "పెరుగు" తో అభిషేకం, సకల కార్యసిద్ధి కొరకు "దశావతార హోమం" సాయి హారతులు, నీరాజన మంత్రపుష్పము, చతుర్వేదస్వస్తి, పవళింపుసేవ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బాబా వారు వచ్చిన భక్తులకు ప్రత్యేక అలంకారంతో దర్శనం ఇచ్చారు. వచ్చిన భక్తులు తీర్థ ప్రసాదాలు తీసుకుని బాబా వారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయం చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు దంపతులు, సెక్రటరీ అర్వపల్లి నిరంజన్ దంపతులు, కోశాధికారి కురువెళ్ళ వెంకట జగన్మోహన్రావు దంపతులు మరియు సాయినాధుని భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ముదిరాజులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**- ఖమ్మంలో ఎమ్మెల్సీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన ముదిరాజులు**

(ఖమ్మం-విజయం న్యూస్):



ముదిరాజులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా యావత్ ముదిరాజులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, ముదిరాజుల మనోభావాలకు భంగం కలిగించిన కౌశిక్ రెడ్డిని ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలని లేదంటే ఆందోళన చేపడతామని తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు, గౌరవ అధ్యక్షులు శీలం పాపారావులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కౌశిక్ రెడ్డి శవయాత్ర నిర్వహించారు. అనంతరం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిని అని మరిచిపోయి కండ్ల కావరంతో వల్లు మదమెక్కిన బిఆర్ ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ ముదిరాజుల కులానికి చెందిన ఓ చానల్ రిపోర్టర్ ను కిడ్నాప్ చేసి గదిలో బంధించి చిత్రహింసలు పెట్టి కొట్టడం కాకుండా నోటికొచ్చిన విధంగా అసభ్య పదజాలంతో దూషించడాన్ని తీవ్రంగా ఖండించారు. ముదిరాజులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే భర్తరఫ్ చేయాలని లేదంటే వచ్చే ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి ప్రతాపను వెంకటేశ్వర్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ కొప్పెర జానకిరాములు, ఉపాధ్యక్షులు కొప్పెర వెంకటనర్సయ్య, ప్రతాపను రామనాధం, దంతాల కేశవులు, పడిశబోయిన రమేష్, కార్యదర్శులు కాళంగి మోహన్ రావు, తిప్పట్ల నర్సింగరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి గొడుగు నాగేశ్వరరావు, కోశాధికారి గాదె రాంబాబు, యూత్ జిల్లా అధ్యక్షులు పొన్నెబోయిన సాయి, యూత్ జిల్లా నాయకులు వెంగంపల్లి సురేష్, కుడితి సురేష్, దంతాల నర్సింహరావు, బాషబోయిన ఉపెందర్, పందుల ఉపేందర్, శీలం నాగేశ్వరరావు, పిట్టల రాంబాబు, కొప్పెర సాయిరామ్ లెళ్ళ లక్ష్మణ్, శీలం కళావతి పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపిన మద్ది శ్రీనివాస్ రెడ్డి

**మాణిక్యరావ్ ఠాక్రేను సన్మానించిన అధికారప్రతినిధి**

(కూసుమంచి-విజయం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికారప్రతినిధిగా రెండవసారి ఎంపికైన డాక్టర్ మద్ది శ్రీనివాస్ రెడ్డి శనివారం జూబ్లీహిల్స్‌లోని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు, మల్కాజ్ గిరి ఎంపీ రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకముంచి అధికార ప్రతినిధి పదవిని అందించినందుకు సర్వదా రుణపడి ఉంటానని, అందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గం, ఖమ్మం జిల్లాలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, జరుగుతున్న పరిణామాల గురించి, రేవంత్ రెడ్డి కి వివరించారు. అనంతరం రేవంత్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. అలాగే గాంధీభవన్‌కు వచ్చిన రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్యరావు ఠాక్రే ను మద్ది శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆయన్ను ఘనంగా సన్మానించారు. రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఠాక్రే మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చే వరకు విరామం లేకుండా పోరాటం చేయాలని, ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు.



## గిరిజనులకు శుభవార్త

**మొదటి పేజీ తరువాయి..**

ఇక రాష్ట్రవ్యాప్తంగా అదే రోజు పోడు భూముల పట్టాలు నియోజకవర్గాల వారీగా కలెక్టర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు సమక్షంలో పోడు పట్టాలను రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు అందించనున్నట్లు మంత్రి పువ్వాడ తెలిపారు. పోడు పట్టాల పంపిణీతో అటవీ భూముల అన్యాక్రాంతానికి చెక్ పెట్టాలని సర్కారు నిర్ణయించిందని, తమ కమతాల చుట్టూ ఉన్న ఫారెస్టు భూముల రక్షణ సదరు పట్టాదారులకే అప్పగిస్తుందని, తద్వారా ఆక్రమణలకు అవకాశం లేకుండా కట్టడి చేయడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో అటవీ భూముల పరిరక్షణే ధ్యేయం గా అటవీ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసిందని అన్నారు. పోడుకు పట్టాలు ఇచ్చిన తర్వాత ఇకపై అంగుళం భూమి ఆక్రమణలకు గురి కాకుండా పక్కాగా చర్యలు తీసుకునేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. దశాబ్దాల పాటు పోడు భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ పట్టాల కోసం ఎదురు చూస్తున్న పోడు రైతుల కలను సీఎం కేసీఆర్ సాకారం చేసారని రాష్ట్రవ్యాప్తంగా పోడు రైతులు అందరి తరపున మంత్రి పువ్వాడ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పుసులూరి జనార్దన్ రావు నివాళులర్పించిన మాధవిరెడ్డి



(కూసుమంచి-విజయం న్యూస్)

నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురంకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పుసులూరి జనార్దన్ అనారోగ్యంతో మరణించగా, ఆ విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవిరెడ్డి, రాజేశ్వరపురంలోని జనార్దన్ నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహం పైన కాంగ్రెస్ కండువా ఉంచి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మంగ్రాజుపల్లితండాకు చెందిన గుగులోత్ నాగేశ్వరరావు ఖమ్మం నుంచి బైక్ పైన వస్తున్న సమయంలో మద్దులపల్లి సమీపంలో బైక్ యాక్సిడెంట్ జరిగింది. ఈ ప్రమాదంలో నాగేశ్వరరావు కాలు విరిగి గాయపడగా, ఆ విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు మాదవి రెడ్డి, నాగేశ్వరరావును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాధవిరెడ్డి వెంట నేలకొండపల్లి కాంగ్రెస్ నాయకులు దండ సత్యనారాయణ, దండ వెంకటేశ్వర రావు, సుడిగాలి నర్సయ్య, రెడ్డెబోయిన నవీన్, పుసులూరి శారద, కూసుమంచి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బందారుపల్లి శ్రీనివాస రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అద్దంకి కోటయ్య చారి, కిసాన్ సెల్ కూసుమంచి మండల ఉపాధ్యక్షుడు బత్తుల అంజయ్య యాకుబు తదితరులు హాజరైయ్యారు.

## సర్కార్ పాఠశాలలకు ట్యాబ్‌లు పంపిణీ

(కూసుమంచి-విజయంన్యూస్)



మండల విద్యాశాఖ కార్యాలయం కూసుమంచి నందు 12 ప్రాథమికోన్నత పాఠశాలలు మరియు 41 ప్రాథమిక పాఠశాలలకు మొత్తం 53 పాఠశాలలకు ట్యాబ్ లు పంపిణీ చేయడం జరిగింది. వీటిని పాఠశాలకు సంబంధించిన సమగ్ర సమాచారం నమోదు చేయుట కొరకు ఉపయోగించనైనది అనగా విద్యార్థిని, విద్యార్థుల పూర్తి సమాచారం, మధ్యాహ్న భోజన నానికి సంబంధించిన సమాచారం , యూనిఫార్మ్ మరియు పాఠ్య పుస్తకాలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల హాజరు నమోదు తదితర సమాచారం నమోదు చేయుటకై వీటిని ఉపయోగించనైనది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ డి.కృష్ణ రావు కంప్యూటర్ ఆపరేటర్ జి కృష్ణ తులసి, సిఆర్పిలు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్ విగ్రహావిష్కరణకు భూమిపూజ..

(ఖమ్మం రూరల్-విజయంన్యూస్)

వైఎస్సార్ తెలంగాణ పార్టీ పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలంలో నిర్మిస్తున్నటువంటి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కార్యాలయము నందు వైయస్సార్ విగ్రహావిష్కరణ కొరకు ఆ పార్టీ నాయకులు శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ అభిమాని రామ సహాయం నరేష్ రెడ్డి, రాష్ట్ర విగ్రహాల కమిటీ సమన్వయకర్త నీలం రమేష్, వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిల రెడ్డి పాలేరు నియోజకవర్గం వ్యక్తిగత సహాయకులు నంద్యాల రవీందర్ రెడ్డి, వైరా కోఆర్డినేటర్ ధర్మసోత్ రామ్ నాయక్, ఖమ్మం కోఆర్డినేటర్ తుమ్మల కృష్ణమోహన్, పాలేరు నియోజకవర్గం నాయకులు పసుపులేటి సైదులు, వాలూరి సత్యనారాయణ, వైవిడి రెడ్డి, స్వరూప రాణి, వద్దిరాజు లక్ష్మి, కిషోర్ నాయక్, బత్తిని యాలాద్రి, బానోత్ ఉపేందర్, చిట్యాల సైదబాబు, అన్నబత్తులకృష్ణ, భూనోత్ సీతారాం, బోయినఉపేందర్, వీరాంజనేయులు, సురేష్ రెడ్డి, పట్టాభి గోపి, నరసింహారావు, కృష్ణ, వెంకన్న, వంశీ, పి ఉపేందర్, పంబ జయరాజు, కాశి, ఎల్లయ్య, పూడుగు సుధాకర్, తదితరులు వైయస్సార్ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విలీనామా..? విహారమా..?

(మొదటిపేజీ తరువాయి..)

**తప్పుడు నిర్ణయాల పట్ల ప్రశ్నల వర్షం కురిపించింది.. అక్కడ, ఇక్కడ ప్రభుత్వాలను కడిగేసింది.. తెలంగాణ ప్రజలకు అండగా ఉంటానని భరోసానిచ్చింది.. అద్భుత స్పీచ్ తో, మొండి దైర్యంతో ప్రజల్లోకి వెల్లింది.. పోరాటం చేస్తూ జైలుకు వెల్లింది.. వెల్లిపోతుందనుకున్న ఆమె గోడకు కొట్టిన బంతి వలే తిరిగి ప్రజల చేంతకు చేరింది..ప్రభుత్వంపై పోరాటాన్ని మరింత ఉద్రుత్తం చేసింది.. ఇదంతా ఎవరి కోసం అనుకుంటున్నారా..? ఐరెన్ లేడి.. ఆడపులి.. వైఎస్ షర్మిళ గురించే... అలాంటి లీడర్ తాను స్థాపించిన పార్టీని తల్లిపార్టీలో కలిపేందుకు సిద్దమైనట్లు ప్రచారం జరుగుతోంది.. అందుకోసం అధిషానంను కలిసేందుకు రాజదానిలో తిష్టా వేసింది.. బిజినెస్ పార్టనర్ లతో కలిసి ఢిల్లీలో చక్రం తిప్పేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది.. అయితే ఆమె వీలనం చేస్తుందా..? ఆ పార్టీతో విహారం చేస్తుందా..? ఎవరికి అంతుపట్టని ప్రశ్నగా మారింది.. ఇన్ని కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేసిన నేను పార్టీని విలీనం ఎందుకు చేస్తా..? అని మీడియాముందు చెబుతున్నప్పటికి అధిష్టానం వద్ద మాత్రం వీలనం పల్లవి అందుకుంటున్నట్లు తెలుస్తోంది.. అసలు విలీనం అవుతుందా..? విహారం చేస్తుందా..? ఎమ్మెల్యేగా పోటీ చేస్తుందా..? ఎంపీకి వెళు తుందా..? ఆమె దారేటు..? అనుచరుల రూటే ఎటు..? ఇదంతా తెలుసుకోవాలంటే..? విజయం పత్రిక ప్రతినిధి అందిస్తున్న ప్రత్యేక కథనం మీరందరు చదవాల్సిందే..?**

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

రాష్ట్ర రాజకీయాల్లోనే లేడి టైగర్ గా, ఫైర్ బ్రాండ్ గా పేరుగాంచిన వైఎస్ షర్మిళ అతిచిన్నవయస్సులోనే రాజకీయ పార్టీ స్థాపించి అధికార పార్టీలకు ముచ్చెమటలను పట్టించారు. ప్రజల గుండె చప్పుడు గా పేరుగాంచిన స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయురాలు వైఎస్ షర్మిళ రాజన్న రాజ్యం పేరుతో నూతన పార్టీని స్థాపించి ప్రజల్లోకి వెళ్లారు. అనితకాలంలోనే ప్రజాధారణ పొందిన రాజకీయ నాయకురాలిగా గుర్తింపు పొందారు.. అధికారమే లక్ష్యంగా ముందుకు సాగిన ఆమె, అధికార పార్టీలు, ప్రతిపక్షాలపై నిప్పులు చేరిగారు. రాజన్న రాజ్యంలో పాలన ఎలా ఉంది..? నేటి నైజం దోర పాలన ఎలా ఉంది అంటూనే సీఎం కేసీఆర్ పై బాణం ఎక్కుపెట్టి ముందుకు కదిలిన వైఎస్ షర్మిళ ఆలోచనకు..అదిలోనే స్పీడ్ బ్రేకులు పడుతున్నట్లు కనిపిస్తున్నాయి.. ఎంత వేగంగా పార్టీని స్థాపించారో..? అంతే వేగంగా పార్టీని ముంచే ప్రయత్నాలు జరుగుతున్నాయి.. మరో పార్టీలో విలీనం చేసేందుకు అడుగులేస్తున్నట్లుగా ముమ్మరంగా ప్రచారం జరుగుతున్న తరుణంలో ఆమె రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థికంగా మారిందనే చెప్పాలి.. పార్టీని విలీనం చేయడమా..? మరో పార్టీతో పొత్తుతో ముందుకు వెళ్లడమా అనే విషయంలో తర్జన భర్జన పడుతున్న అధినేత్రి.. మరో పార్టీ అధిష్టానం నిర్ణయం కోసం దేశ



రాజదానిలో మకాం వేసినట్లు తెలుస్తోంది.. మట్టి పట్టుకుని ప్రమాణం చేసిన వైఎస్ షర్మిళ.. ఆ సీటులో పోటీ చేసేందుకు అధిష్టానం వద్ద మంకుపట్టు పట్టి వీడటం లేదని విశ్వసనీయ సమాచారం.. అయితే ఆ స్థానం.. లేదంటే ప్రస్తానమే..ప్రజాపోరాటమే అన్నట్లుగా ఆ పార్టీ అధినాయకుడి వద్ద డిమాండ్ ఉంచినట్లు ప్రచారం జరుగుతోంది.. ఇంతకు ఆమె అడుగులే ఎటువైపు పడుతున్నట్లు.. ఆమె రూట్ ఎటువైపు..? మరింత వివరాలు తెలుసుకుందాం..?

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి గా పనిచేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానానంతరం తన కుమారుడు వైఎస్ జగన్ ను సీఎంగా చేసేందుకు వైఎస్ షర్మిళ రాజకీయ రంగప్రవేశం చేసింది. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో షర్మిళ ఎవరో సమాజానికి తెలియలేదు. కానీ వైఎస్ మరణం తరువాత అన్న కోసం రాజకీయ ప్రవేశం చేసిన వైఎస్ షర్మిళ ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసింది. ఆనాటి కాంగ్రెస్ సర్కార్ ను తూర్పారభట్టిన వైఎస్ షర్మిళ రాష్ట్ర విభజన అనంతరం అన్నను సీఎంగా చేసేందుకు ఏపీలో పర్యటించారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఏపీలో జగన్ సీఎం కాగా, 2021లో తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు చేసేందుకు గాను వైఎస్ షర్మిళ ప్రత్యక్షంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఖమ్మం కేంద్రంగా వైఎస్ షర్మిళ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని స్థాపించి అధికారమే లక్ష్యంగా, రాజన్న రాజ్యం స్థాపన కోసం పార్టీని ప్రారంభించారు. ఆనాటి నుంచి నేటి వరకు విరామం లేకుండా అధికార పార్టీలపై పోరాటం చేస్తూనే ఉన్నారు. ప్రజలకు మరింతగా చేరువ అయ్యేందుకు వైఎస్ షర్మిళ మరోసారి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టారు. దీంతో ప్రజలందరు కూడా అడుగడుగున నీరాజనాలు పలికారు. వైఎస్ఆర్ కూతురు మా వాడకు వస్తుందనే ఆలోచనతో ప్రజలందరు బ్రహ్మరథం పట్టారు.

## ప్రభుత్వాలపై విరుచకపడ్డ షర్మిళ

తెలంగాణ రాష్ట్రంలో రాజన్న రాజ్యమే లక్ష్యంగా పార్టీని స్థాపించిన వైఎస్ షర్మిళ అవకాశం దొరికినప్పుడల్లా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై విరుచకపడ్డారు. ప్రభుత్వ లోపాలు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం పై ద్వజమెత్తారు. పార్టీ, ప్రభుత్వ ఆరోపణలే కాకుండా ప్రజావ్యతిరేక విధానలపై ఎండగడుతూనే వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ సంచలన రాజకీయ నాయకురాలుగా మారారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ సర్వత్ర హాట్ టాఫిక్ గా మారిపోయారు. మహబాద్ ఎమ్మెల్యే పై చాలా ఘోరంగా అసభ్యపదజాలంను ఉపయోగిస్తూ ప్రసంగం చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాఫిక్ గా మారింది. అంతేకాకుండా మంత్రులపై చాలా ఘోరంగా ఆరోపణలు చేశారు. దీంతో అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు షర్మిళ పర్యటనను అడుగడుగున అడ్డుకున్నారు. పోలీసులు అరెస్టులు చేశారు. చివరికి జైలుకు కూడా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆమె చేపట్టిన పాదయాత్రకు ఆటంకాలు, అవమానాలు, అరెస్టులు, కేసులు, నిర్భంధాలు ప్రయోగించినా లెక్క చేయకుండా షర్మిళ తన లక్ష్యం నేరవేరేందుకు 4వేల కిలోమీటర్ల దూరం పాటు పాదయాత్ర చేశారు. మొండిగా ముందుకు వెళ్లూ ప్రజల్లో గొప్ప పేరు సాధించారు.

## బీజేపీ వదిలిన బాణమని ప్రచారం

వైఎస్ షర్మిళ తెలంగాణలో రాజకీయ పార్టీని స్థాపించడం పట్ల తీవ్ర ఆరోపణలు వచ్చాయి. బీజేపీ వదిలిన బాణం అని, జగన్ వదిలిన బాణం అని, కేసీఆర్ వదిలిన బాణం అని ముమ్మరంగా ప్రచారం జరిగింది. ఈ ప్రచారానికి ఫుల్ స్టాఫ్ పెట్టేందుకు వైఎస్ షర్మిళ నానా తంటాలు పడ్డారనే చెప్పాలి.. ఎన్నో వేదికలపై ఆమె ఆ ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి వచ్చింది..

## రేవంత్ రెడ్డి పీసీసీ రావడంతో మారిన సమీకరణాలు

వైఎస్ షర్మిళ పార్టీ పెట్టే సమయానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్గపోరుతో తన్నులాడుకుంటూ వస్తున్నారు. అప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ మునిగేపోయే పడవలా మారింది.. ఇక కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందనుకున్న సమయంలోనే వైఎస్ షర్మిళ పార్టీని స్థాపించి కాంగ్రెస్ నేతలకు గ్యాలం వేసే పనిలో పడ్డారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా గోడమీద పిల్లిలా చూశారు. అయితే కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ రెడ్డికి పీసీసీ ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీలో మరింతగా నూతన ఉత్తేజం వచ్చింది. దీంతో కాంగ్రెస్ పార్టీ ఫుల్ జోస్ లో ఉంటే, వైఎస్ఆర్ టీపీ డౌన్ పాల్ లోకి వెళ్లింది.. రాజకీయ సమీకరణాలే మారిపోయాయి.

## పాలేరు కోసం పట్టువీడని షర్మిళ

బీఆర్ఎస్ పార్టీని ఓడించాలంటే కాంగ్రెస్ పార్టీ పొత్తు తప్పని సరి అవసరమని భావించిన వైఎస్ షర్మిళ ఆ విధమైన చర్చలు ప్రారంభించినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే పార్టీలో విలీనం చేయడమా..? పార్టీతో పొత్తుకు వెళ్లడమా అనే విషయం పక్కన బెడితే వైఎస్ షర్మిళ ఖమ్మం పర్యటనలో పాలేరు నుంచి పోటీ చేస్తున్నా అని మట్టి పట్టుకుని ప్రజలకు హామినిచ్చిన వైఎస్ షర్మిళా ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో విలీనం కోసం ప్రయత్నం చేస్తున్నప్పటికి పాలేరు అసెంబ్లీ స్తానానికే పోటీ చేస్తానని తెల్చి చెబుతున్నట్లు సమాచారం. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం ఖమ్మం ఎంపీగా పోటీ చేయాలని, అవసరమైతే కేంద్రమంత్రి పదవి దక్కే అవకాశం ఉంటుందని నచ్చజెబుతున్నారంటా..? ఇక కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇటీవలే మీడియాతో మాట్లాడుతూ వైఎస్ షర్మిళది కూడా కాంగ్రెస్ కుటుంబమేనని,షర్మిళ తెలంగాణ కంటే ఏపీలో ఉంటే బాగుంటుందని సలహానిచ్చారు. ఈ విషయంపై వైఎస్ షర్మిళ సీరియస్ అయినట్లు సమాచారం. కచ్చితంగా తెలంగాణలో ఉంటానని, తెలంగాణ అసెంబ్లీలో అడుగుపెడతానని తెల్చిచెప్పినట్లుగా సమాచారం. మరీ వైఎస్ షర్మిళ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు..? విలీనం చేస్తారా..? పొత్తులో పోటీ చేస్తారా..? అది కూడా అసెంబ్లీకి చేస్తారా..? ఎంపీగా పోటీ చేస్తారా..? అసలు తెలంగాణలో ఉంటారా..? ఏపీ రాజకీయాల్లోకి వెళ్తారా..? తెలుసుకోవాలంటే కొద్ది రోజుల వేచి చూడాల్సిందే..?

## షర్మిళ దారేటు..?

కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అద్భుత విజయం సాధించడంతో తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలే మారిపో యాయి. ముఖ్యమైన నాయకత్వం అంతా కాంగ్రెస్ వైపు వెళ్తున్నారు. అప్పటి వరకు బీజేపీ పార్టీ వైపు వెళ్తారని అనుకున్నప్పటికి వారందరు కాంగ్రెస్ పార్టీ దూకుడుకు ఫిదా అవుతున్నారు. ఒకానోక దశలో వైఎస్ షర్మిళ కూడా బీజేపీ పార్టీతో పొత్తు పెట్టుకోవాలని భావించారు. కానీ కర్నాటక గెలుపు తరు వాత కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలందర్ని ఒక వైపు తిప్పుకుందనే చెప్పాలి. ఈ క్రమంలో వైఎస్ఆర్ టీపీ పార్టీ నుంచి పార్టీ నాయకులు బయటకు వెళ్లిపోతున్నారు. కొత్తవారేవ్వరు పార్టీలో చేరడం లేదు. వైఎస్ షర్మిళ అనుకున్నంత స్థాయిలో కాకుండా కనీసం 5శాతం మంది ముఖ్యనాయకులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడం లేదు. దీంతో వైఎస్ షర్మిళకు పార్టీ నడిపే విషయంలో క్లారిటీకి వచ్చినట్లు కనిపిస్తున్నారు. మరో పార్టీతో కలిసిపోకపోతే రాజకీయంలో వెనకబడి పోతామని భావిం చిన వైఎస్ షర్మిళ అందుకు గాను కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గుచూపుతున్నారు. అయితే ఆమె పార్టీలో తమ పార్టీని విలీనం చేస్తారా. .? పార్టీతో పొత్తుపెట్టుకుంటారా..? అనే సందేహాలు నెలకొన్నాయి. వైఎస్ షర్మిళ కూడా అదే కన్ఫ్యూజన్ లో ఉండిపోయారు. పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలా..? పొత్తుతో రాబోయే అసెంబ్లీలో పోటీ చేయాలనే ఆలోచనలో వైఎస్ షర్మిళ సతమ తమవుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడు తూ 4వేల కిలోమీటర్ల దూరం పాటు కాలినడకన నడి చిన నేను పార్టీని ఎలా విలీనం చేస్తారని అనుకుంటున్నారని మీడియాపై రుసరుసలా డారు. కానీ ఢిల్లీలో మాత్రం విలీనం చేసే ప్రక్రీయ జరుగుతు న్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆమె మాత్రం ఎలాంటి నిర్ణయం తీసు కోవాలో అర్థం గాక తలబాదుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఆ పార్టీ నాయ కత్వం మాత్రం విలీనం వైపు మొగ్గు చూపుతు న్నట్లు సమాచారం. ఇప్పటికే అన్ని జిల్లాలో అత్యవసర సమావేశాలు నిర్వహించిన వైఎస్ ఆర్ టీపీ నాయకులు కాంగ్రెస్‌లో విలీనం అయితే బాగుంటుందని కోరుకుంటున్నట్లు తెలుస్తోంది.

